నూతన కార్యవర్గం

రాజు యాదవ్ ను సన్మానిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

సైదాబాద్, ఏప్రిల్ 1: పాతబస్తీలో ప్రసిద్ధి చెందిన ఉప్పరిగూడ శ్రీరామ భక్త సమాజం ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీరామ నవమి ఉత్సవాల సందర్భంగా ఉప్పర్ గూడకు చెందిన రాజు యాదవ్‌ను శ్రీ రామభక్త సమాజం నూతన అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు సంపత్ యాదవ్, నిరంజన్ యాదవ్, ధనరాజ్ యాదవ్, వీరేశ్ యాదవ్, గోపీయాదవ్, ప్రమోద్ కుమార్, అజయ్ యాదవ్, క్రాంతి యాదవ్, ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'పూర్వీకుల భూమిని కబ్జా నుంచి కాపాడాలి'

కీసర, ఏప్రిల్ 1: తమ పూర్వీకులకు చెందిన భూమిని కబ్జా నుంచి కాపాడాలని పలుమార్లు ఫిర్యాదు చేసినా నాగారం మున్సిపల్ కమిషనర్ పట్టించుకోవడం లేదని బాధితులు తీవ్ర స్థాయి లో ధ్వజమెత్తారు. కీసరలో మంగళవారం రాం పల్లి గ్రామానికి చెందిన కొన్నే అంజయ్యగౌడ్, కొన్నే శంకర్‌గౌడ్, కొన్నే హరిదాస్‌గౌడ్‌లు మీడి యా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు అనుకూలంగా కోర్టు తీర్పు ఇచ్చిన స్థానిక మున్సిపల్ కమిషనర్ కబ్జాదారులకే వత్తాసు పలుకుతూ అనుమతులు లేకుండా చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేద న్నారు. రాం పల్లి రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 381, 382,383,384,387లో తమ పూర్వికులైన జమ్మల కిష్టమ్మ-నర్సయ్యలకు 31.13 ఎకరాల భూమి ఉందని, వారి తదనం తరం వారి వారసులైన కొన్నే లక్ష్మీ, మల్లమ్మలకు చెందుతుం దని, అయితే తమ పూర్వికుల ప్రమే యం లేకుండానే కొంత మంది దయాదులు కొందరు తప్పుడు పత్రాలతో ఆ భూమిని విక్రయించి అమ్ముతుండగా విషయం తెలుసుకున్న తాము 20003లో వెంటనే కోర్టును ఆశ్రయించగా ఆ భూమి తమకే చెందుతుందని 2006లో కోర్టు తమకు అనుకూలంగా తీర్పు నిచ్చిందని చెప్పారు. కోర్టు తీర్పు ఆధారంగా అప్పటి తహసీ ల్దార్ జమ్మల కిష్టమ్మ వారసులకు మోటేషన్ చేసిందని, కొందరు అక్రమార్కులు ఆ భూమిలో లక్ష్మీనగర్ అసోసియే షన్ పేరిట ప్లాట్లు విక్రయించారు. దీంతో పలుమార్లు కోర్టును ఆశ్రయించిన తీర్పు తమకే అనుకులంగా రావడం జరిగింద న్నారు. గత సంవత్సరం 2024లో హైకోర్టును ఆశ్రయించగా తమ కే అనుకూలంగా తీర్పు వచ్చిందనిఆ స్థలంలో రిజిస్ట్రేష న్‌లను నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసిందని, ఆ స్థలంలో వివాదం ఉందని సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదే శించింది. హైకోర్టు ఆదేశాలను తుంగలో తొక్కి కొంతమంది అక్రమార్కులు మున్సిపల్ అధికారుల అండదండలతో ఆ స్థలంలో రూంలను వేసి కంపౌండ్ వాల్ నిర్మించి కబ్జాలకు పాల్పడుతున్నారని అన్నారు. అధికారుల మీద తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పేదలకు వరం సీఎం సహాయనిధి

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంట్‌పేట్, ఏప్రిల్ 1: కొంత కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఎర్రమేకల పద్మమ్మ నగరంలోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి రెండు లక్షల ఎల్వోసీని మంగళవారం అందజేశారు. సీఎం సహాయనిధి పేదలకు వరంగా మారిందన్నారు. ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉండటంతో వైద్యం చేయించుకోవడా నికి డబ్బులు లేకపోవడంతో వారు పడుతున్న బాధను గమనించి ఎల్వోసీ ద్వారా చికిత్స చేయించుకోవడా నికి అవకాశం కల్పించారు. ఆపద సమయంలో ఆపన్న హస్తం అందించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సహాయాన్ని ఎప్పుడూ మర్చిపోలేమని పద్మ అన్నారు.

ఎల్వోసీ పత్రాన్ని అందజేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



యుగేంద్రశర్మకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ఆర్కేపురం డివిజన్‌లో..

ఆర్కేపురం: అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినిగయోగం చేసుకోవాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్ చెందిన యుగేంద్ర శర్మ కు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.48 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో యుగేంద్ర శర్మకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేశ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, నాయకులు సాజీద్,మహేం దర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, పెంబర్తి శ్రీనివాస్,వలిగొండ దీపు తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలి

మాట్లాడుతున్న మాజీ డిప్యూటీ మేయర్ ఇబ్రహీంశేఖర్

బడంగ్‌పేట్, ఏప్రిల్1: బాలా పూర్ గ్రామంలో బెల్ట్ షాపులు బంద్ చేయాలని మాజీ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ డిమాండ్ చేశారు. చట్టానికి వ్యతిరేకంగా నడుస్తున్న బెల్ట్ షాపులపై అన్ని పార్టీలు ఏకగ్రీవ తీర్మానం చేయాలని ఆయన కోరారు. మ త్తుకు బానిసై యువత బతుకును ఆగం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు తాగి చిన్న వయసులోనే మృతి చెందుతున్నారని వాపోయారు. గంజాయిని నియంత్రించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందుతుందని ఆయన మండిపడ్డారు. మత్తుకు బానిసైన యువత డబ్బుల కోసం తల్లిదండ్రులను సైతం ఇబ్బందులు పెడుతున్నారని ఆయన పేర్కొన్నారు. తాగిన మత్తులో అమ్మాయిలపై లైంగిక దాడులకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్‌లో జరిగిన సంఘటన అందుకు ఉదాహరణ అన్నారు. ప్రతిరోజు ఏదో ఒక చోట ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుం టున్నయని ఆయన మండిపడ్డారు. పోలీస్ అధికారులు మత్తు పదార్థాలు నియంత్రించడంలో ఎందుకు అలసత్వం వ హిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు దృష్టి పెట్టి బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న పాండు ముదిరాజ్, సంఘం నాయకులు

కందుకూరు ఏప్రిల్ 1. మానవతా దృక్ప థంతో మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. మండల పరిధిలోని నేదునూరు గ్రామానికి వెళ్లిన పోలెమోని కుమార్ ముది రాజ్ మృతి చందడంతో కుమార్ పేద కుటుంబం కావడం వల్ల ముదిరాజ్‌సంఘం నాయకులు అందరూ కలిసి గ్రామ గ్రామం నుంచి ముదిరాజులు ముందుకు వచ్చి ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని ఉద్దే శంతో చెయ్యి చెయ్యి కలిపి రూ. 54 వేల రూపాయలను జమ చేసి అతడి కుటుంబా నికి అందజేసిన అనంతరం మండల ముది రాజ్ సంఘం అధ్యక్షుడు పిట్టల పాండు ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజుల లో పేద కుటుంబాలను ఆదుకుంటామని తెలి పారు. కుమార్ మృతి చెందడం బాధాకర మని పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలి పారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్,కొరివి సురేందర్ ముది రాజ్, యూత్ అధ్యక్షులు కాకి మధు ముది రాజ్, సుదర్శన్, ఎడ్ల ఉదయ్, వెంకటేశం, శ్రీనివాస్, సురేశ్, గణేశ్, కరుణాకర్, లక్ష్మణ్, పాండు, నాగేశ్, నరహరి, శ్రీశైలం, వెంకటేశ్ ముదిరాజ్, స్వామి, శివ ముదిరాజ్, సాయి పాల్గొన్నారు.

పథకాలను వినియోగించుకోవాలి

సన్నబియ్యం పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్, ఏప్రిల్ 1 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథ కాన్ని మన్సురాబాద్ ఎరుకల నాంచారమ్మ బస్తీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఎల్‌బీ నగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, సీనియర్ నాయకులు జగదీశ్ యాదవ్, జక్కిడి రఘువీర్ రెడ్డి పాల్గొన్నారు.

కందుకూరు: ప్రభుత్వ పథకాలను సద్వి నియోగం చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా పరి షత్ మాజీ చైర్‌పర్సన్ అనితా రెడ్డి, గ్రంథా లయ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధి లోని పులిమామిడి, జెత్వారం, పులిమామిడి ,కొత్తగూడ గ్రామాల్లో సన్న బియ్యం పథ కాన్ని ప్రారంభించారు. కందుకూరులో మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, కొత్తగూ డలో భూపాల్ రెడ్డి, సొడపు శేఖర్ గౌడ్, సంజీవరెడ్డి, నేదునూరులో మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి, అష్జల్ బేగ్, దెబ్బడగూడలో మాజీ సర్పంచ్ ఏనుగు శ్రావణి జంగారెడ్డి ప్రారంభించి మాట్లాడారు.

ఆర్‌కేపురం: పేద కుటుంబాలకు సన్న బువ్వ అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ నాయకులు తెలి పారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యులు, మాజీ శాసనసభ్యుడు కిచ్చె న్నగారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు, టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్ రెడ్డి సూచనలతో మంగళవారం ఆర్కే పురం డివిజన్ పరిధి లోని ఎన్టీఆర్ నగర్ లో రేషన్ షాప్ వద్ద యువ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు.

దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న నరసింహారెడ్డి

మలక్ పేట, ఏప్రిల్ 1: వేసవిలో దాహా ర్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో దోహ దపడతాయని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి, ఉపసంచా లకుడు దామోదర్ అన్నారు. మలక్ పేట లోని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన గ్రేడ్ -1 కార్యదర్శి చిలక నరసింహారెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్‌కు వచ్చే రైతులు మార్కెట్లో పనిచేస్తున్న హమాలీల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశా మని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీసీఏ టీ చైర్మన్, ఆనియన్ మర్చంట్స్ అసో సియేషన్ అధ్యక్షుడు చేగూరి వెంకటరమణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుగ్గు జగదీశ్ కుమార్, సభ్యులు కృష్ణ, జగదీశ్, సురేశ్, ఈశ్వరయ్య, విశ్వం, కొండల్ తో రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాలు ఎంచుకొని చదవాలి

బహుమతులు అందజేసిన సినీ నటి గీతా భాస్కర్, కళాశాల కార్యదర్శి డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి

మలక్ పేట, ఏప్రిల్ 1: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటి సాధనకు కృషి చేయాలని సినీ రైటర్, నటి గీతా భాస్కర్ విద్యార్థులకు సూచించారు. రవీంద్ర భారతిలో నిర్వహించిన దిల్ సుఖ్‌నగర్ అని బీసెంట్ మహిళా డిగ్రీ కళాశాల ఫేర్వెల్ డే వేడుకలకు మంగళవారం ఆమె ముఖ్య అతి థిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను 58 సంవత్సరాల వయసులో సినిమా ల్లోకి వచ్చానని, స్క్రీన్ పై రాణించడం ద్వారానే తనకు గుర్తింపు లభించిందన్నారు. కళ అంటే గోడల పై మాత్రమే కనిపించేది అని అనుకునేవారని, కానీ నేడు మ్యాథ్స్ సైన్స్ సోషల్ ని కూడా కలలో కలిపేశార న్నారు. ఏ రంగాన్ని ఎంచుకున్నా ఒక ప్రణా ళికతో ముందుకు సాగాలన్నారు. మన ప్రయాణంలో అనేక ఒడిదుడుకులు ఎదుర వుతాయని, నిరుత్సాహ పరిచేవారు కూడా ఉంటారని, కానీ దేనికి బెదరకుండా గమ్యాన్ని ముద్దాడే వరకు పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. పట్టుదల, కసి, కృషి ఈ మూడు ఉంటే దేనినైనా సాధించవ చ్చునని ఆమె పేర్కొన్నారు. అనంతరం అని బీసెంట్ మహిళా డిగ్రీ కళాశాల కార్యదర్శి డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి భకు ఏది అడ్డు కాదని, వయస్సుతో పనిలే దని, నేర్చుకోవాలనే తపన ఉంటే చాల న్నారు. ఈ సందర్భంగా వివిధ అంశాల్లో ప్రతిభను చాటిన విద్యార్థులకు ప్రతిభా పుర స్కారాలు ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రద ర్శనలు ఆహూతులను అలరించాయి. కార్యక్ర మంలో అనిబీసెంట్ మహిళా డిగ్రీ కళాశాల కార్యదర్శి డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి, ప్రిన్సి పాల్ రాజవల్లి విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి శోభాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

డీడీ కాలనీ అహోబిల మఠం వద్ద పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

అంబర్ పేట : ఏప్రిల్ 6న జరిగే శ్రీరామ నవమి శోభాయాత్రలో భక్తులు అధిక సంఖ్య లో పాల్గొనాలని అంబర్‌పేట అసెంబ్లీ శ్రీరా మనవమి ఉత్సవ సమితి కన్వీనర్ డా.ఎన్. గౌతమ్ రావు పేర్కొన్నారు. డీడీ కాలనీలోని అహోబిల మఠం వద్ద శోభాయాత్రకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. గౌతమ్ రావు మాట్లాడుతూ.. మన చరిత్రలో శ్రీరామనవమికి ఘనత ఉందన్నారు. హిం దువులు భారీసంఖ్యలో హాజరై జయప్రదం చెయ్యాలని గౌతమ్ రావు కోరారు. కార్యక్ర మంలో కార్పొరేటర్ ఉమారమేశ్ యాదవ్, నాయకులు అజయ్, కృష్ణగౌడ్, శ్యామ్ రాజ్, రమేశ్‌యాదవ్, బుచ్చిరెడ్డి, జగన్, రా మ్ రెడ్డి, దత్తు, అచ్చిని రమేశ్, గోవర్ధన్ రెడ్డి, అడపా చంద్రమౌళి పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడుపొద్దు

కాచిగూడ : మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఏ శ్రీనివాస్ హెచ్చరించారు. నింబోలిఅడ్డాలో వాటర్ ట్యాంకర్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో భాగంగా మంగళవారం హర్రస్ పెంటకు చెందిన ప్రతీక్ సోన్ కాంబ్లెను తనిఖీ చేయగా పరిమితికి మించి ఆల్కహాల్ తాగి పట్టుబ డ్డాడు. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడప రాదని సూచించారు. ట్రాఫిక్ ఏఎస్సై అనిల్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్‌సీయూ భూములు అమ్మితే ఊరుకోం

బడంగ్‌పేట్, ఏప్రిల్ 1: కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పేరుతో యూనివర్సిటీ భూములను సైతం అమ్ముకో వడానికి సిద్ధమైందని సీపీఎం బాలాపూర్ మండల నాయకుడు దాసరి బాబు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులపై జరుగుతున్న దమనకాండను ఎక్కడ ప్రశ్నిస్తారోనని ముందస్తు అరెస్టులు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మీర్‌పేట్ పోలీసులు తనను ముందస్తు అరెస్టు చేశారన్నారు. ఉచిత పథకాల కోసం యూనివర్సిటీ భూములను అమ్ముకోవడం దారుణమ న్నారు. హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీ(హెచ్‌సీయూ)కు సంబంధించిన 400 ఎకరాల భూమిని కాజేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. యూనివర్సిటీ భూములను అమ్మ వద్దని విద్యార్థులు అడ్డుకుంటే వారిపై కర్కశంగా పోలీ సులు వ్యవహరించారని అన్నారు. అమ్మాయిలను జుట్టు పట్టి లాక్కెళ్లడం, విద్యార్థులను బట్టలు చినిగేలా కొట్టడం దారుణమన్నారు. ప్రజాస్వామిక వాదు లంతా ఈ ఘటనను ముక్తకంఠంతో ఖండించాలని అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములను తీసు కునే పద్ధతి ప్రభుత్వం మానుకోవాలని ఆయన పేర్కొ న్నారు. ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు చదువుకుంటుంటే వారి చదువులను భంగం కలిగిం చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతామన్నారు. విద్యార్థులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాధించలే దన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుదని దాసరి బాబు హెచ్చరించారు. విద్యార్థులపై దాడులు చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం తరపున విద్యార్థులకు సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.

సీపీఎం నేతలను అరెస్ట్ చేసిన పోలీసులు

అరెస్ట్ చేయడం సరికాదు...

హయత్ నగర్: సెంట్రల్ యూనివర్సిటీ భూములను డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం 11 గంటలకు నిర్వహించతలపెట్టిన ధర్నాను అడ్డుకునేందుకు పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఎం హయత్ నగర్ సర్కిల్ కార్యదర్శి కీసర నర్సిరెడ్డి, సీపీఎం సర్కిల్ కమిటీ సభ్యుడు కొత్త గణేశ్ గౌడ్, ఎస్ఎఫ్ఐ ఐదు నగర్ సర్కిల్ కార్యదర్శి వంశీ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ మాది ప్రజా పాలన అని చెబుతూ నియంతృత్వ పోకడల వైపు వెళుతుందని మండిపడ్డారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములు 400 ఎకరాలను అక్రమంగా విక్రయించడానికి పూనుకుంటుందని, దాన్ని నిరసిస్తూ సెంట్రల్ యూనివర్సిటీ గేటు వద్ద జరగనున్న ధర్నాలు అడ్డుకునేందుకు సీపీఎం, ఎస్ఎఫ్ఐ నేతలను అరెస్టు చేయడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య విధానానికి అధిక నిధులు కేటాయించాల్సింది పోయి విద్యా కేంద్రాలకు ఉన్న భూములను అక్రమంగా అమ్మడాన్ని సీపీఎం తీవ్రంగా ఖండిస్తుందన్నారు . తెల్లవారేసరికి ఇంటికొచ్చి అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండి స్తున్నామని, తక్షణమే యూనివర్సిటీ భూములను అమ్మకుండా కాపాడాలని సీపీఎం డిమాండ్ చేస్తుందన్నారు . ఈ కాలమాన పరిస్థితిలలో నేడు విద్య, వైద్యం అందని ద్రాక్షగా మారిందన్నారు. ప్రభుత్వం ప్రజలందరికీ ఉచిత విద్య, వైద్య సౌకర్యాలు కల్పించాలని దీనిపై సీపీఎం నిరంతరం పోరాడుతుందని హెచ్చరించారు.

సీపీఎం నాయకుడు దాసరి బాబును ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

బీసీ బిల్లుకు మద్దతుగా చలో ఢిల్లీ

కాచిగూడ, ఏప్రిల్ 1:: తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన 42 శాతం బీసీ రిజర్వేషన్లను పార్ల మెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదించాలని కోరుతూ.. చలో ఢిల్లీ కార్యక్రమానికి మంగళవారం సాయంత్రం రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, ఎమ్మెల్యేలు శ్రీహరి, ఐలయ్య, శంకర్ ప్రకాశ్ గౌడ్ తో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, రఘుపతి బయ లుదేరారు. మంత్రులు మాట్లాడుతూ.. ప్రతిష్టా త్మకమైన రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదిం చిన బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ సమా వేశాల్లో కేంద్ర ప్రభుత్వం ఆమోదించి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

గోల్నాక : అంబర్‌పేట డివిజన్‌లో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ విజయ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ప్రేమ్న గర్, ఓల్డేజ్ హోం బస్తీలో లోప్రెషర్ ఇబ్బందులున్నా యని స్థానికులు ఫిర్యాదు చేయడంతో మంగళవారం సంబంధిత అధికారులతో కార్పొరేటర్ మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు సం తోష్‌చారి, వాసులు పార్వతి, సుగుణ, మం జుల, రజిని, చిట్టి, అశ్విని, పద్మ, ప్రియాంక, శివ, నారాయణ, సూరి పాల్గొన్నారు.

రికార్డు స్థాయిలో ఆస్తిపన్ను వసూళ్లు

కాప్రా, ఏప్రిల్ 1: సర్కిల్‌లో 2024- 2025 సంవత్స రానికి రికార్డు స్థాయిలో ఆస్తి పన్ను వసూలు జరిగాయి. ఈ ఏడాది నిర్ణయించిన టార్గెట్ రూ.61.19 కోట్లను అధి గమించి రూపాయలు రూ. 40.90 లక్షల మేర అధికంగా ఆస్తి పన్ను వసూలు జరగడం విశేషం. ఆఖరి రోజు మార్చి 31 అర్ధరాత్రి వరకు ఆస్తి పన్ను కౌంటర్లు కొనసాగగా, ఆఖరి రోజే రూ .2.42 కోట్ల ఆస్తిపన్ను వసూలైనట్లు అధి కారులు వెల్లడించారు. ఈ ఏడాది సంబంధించి ఆఖరి రోజు వరకు రూ. 61.5 9 కోట్ల ఆస్తి పన్ను వసూలు కావడం విశేషం.

కేంద్రం బీసీ బిల్లును ఆమోదించకుంటే ఉద్యమమే

మాట్లాడుతున్న జాతీయ వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

కాచిగూడ, ఏప్రిల్ 1: కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాల్లో 42 శాతం బీసీ బిల్లును ఆమోదించకపోతే తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేయనున్నట్లు అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ హెచ్చరిం చారు. మంగళవారం కాచిగూడలో విలేకరులతో మాట్లా డుతూ.. అగ్రవర్ణాలకు 10 శాతం కల్పించిన కేంద్ర ప్రభుత్వం అదే తరహాలో తెలంగాణ ప్రభుత్వం బీసీలకు కల్పించిన 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేం దుకు రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో శాసనసభ చేసిన తీర్మానాన్ని ఆమోదించాల్సిన బాధ్యత రాష్ట్ర బీజేపీ మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, నాయకులదేనని, లేని యెడల బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నాయకులను రాష్ట్రంలో తిరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. కేంద్ర బీసీ రిజర్వేషన్ల బిల్లును 9వ షెడ్యూల్లో తక్షణమే చేర్చాలని డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్రంలో బీసీ బిల్లుకు మద్దతు ఇవ్వగా, ముస్లిం రిజర్వేషన్ల సాకుతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంబిస్తుందని ధ్వజ మెత్తారు. దీన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఆరుగురు పార్లమెంట్ సభ్యు లదేనని హెచ్చరించారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

రామంతాపూర్,ఏప్రిల్ 1: రామంతాపూర్ అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధికి అయ్యప్ప స్వామి పరమ భక్తుడు రాచకట్ల యాదగిరి శ్యామల దంపతులు లక్ష రూపాయల ను మంగళ వారం ఆలయ ప్రతినిధులకు విరాళంగా ఇచ్చారు.ఈ కార్యక్రమం లో ఆలయ ప్రతిని ధులు మురళీధర్ నా యర్, రేవు నరసింహ కురుమ, నామ్ రాజిరెడ్డి, నగేశ్ గుప్తా పాల్గొన్నారు.